క్లుప్తంగా...

అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

మల్లాపూర్: నాచారం రాఘవేంద్రనగర్‌లో ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ఆవిష్కరించారు. కార్య క్రమంలో జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు,నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్, కాంగ్రెస్ సీనియర్ నేత రాగిడి లక్ష్మారెడ్డి, బహుజన సాహిత్య అకాడమీ సంస్థ అధ్యక్షులు నల్లరాధాకృష్ణ, విగ్రహ దాత రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

జోరుగా 'కాలనీ నేస్తం కాంగ్రెస్ హస్తం'



మల్కాజిగిరి: ఈస్ట్‌ఆనంద్‌బాగ్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 'కాలనీ నేస్తం కాంగ్రెస్ హస్తం' కార్యక్రమం జోరుగా సాగుతోంది. ఆదివారం ఎఎస్‌రావునగర్, క ల్యాణ్‌నగర్, సీఫెల్ కాలనీ, షిరిడీనగర్ తదితర ప్రాంతాల్లో డీసీసీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కష్టాలు తీరాలంటే రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ రాజ్యం రావాలన్నారు. కార్యక్రమంలో వెంకటేష్‌యాదవ్, ఉమేష్‌సింగ్, బుచ్చిబాబు, వేణు, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

నల్ల పోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు

మల్లాపూర్: నాచారం ఎర్రకుంటలోని శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో నాచారం కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు వీఎస్ ప్రకాష్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ కృష్ణారెడ్డి, చిలుకానగర్ డివిస్ అధ్యక్షులు బాలరాజ్, మొసలి శ్రీనివాస్‌రెడ్డి, గద్ద నర్సింగ్ రావు, జంగం అశోక్, నర్సింగ్ రావు, బిక్షపతి, అశన్న, వాసు, నాగరాజు, హరి, ప్రశాంత్,నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి

మల్లాపూర్: ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేసి దేశభక్తి చాటాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంపాల పద్మారెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి అన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బీజేపీ డివిజన్ అధ్యక్షులు ప్రకాష్ ఆధ్వర్యంలో జాతీయ జెండాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి నవీన్, రాజిరెడ్డి,ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, రమేష్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ టికెట్ బీఎల్‌ఆర్‌కే ఇవ్వాలి


మల్లాపూర్ నుంచి యాదాద్రికి పాదయాత్ర

మల్లాపూర్: ఉప్పల్ బీఆర్ఎస్ టికెట్ బండారి లక్ష్మారెడ్డికి కేటాయించాలని కోరుతూ అశోక్‌నగర్‌కు చెందిన బీఎల్‌ఆర్ వీరాభిమాని శ్రీశైలం యాదవ్ మిత్ర బృందం శనివారం మల్లాపూర్ నుంచి యాదాద్రికి పాదయాత్ర చేపట్టారు. బీఎల్‌ఆర్‌కు టికెట్ రావాలని యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామిని కోరుకున్నట్లు శ్రీశైలం యాదవ్ తెలిపారు. పాదయాత్రలో సంతు యాదవ్, అజిత్, రాంరెడ్డి, ముత్యంరాజ్, తనజీరావు, శ్రీను, బోదాస్ సురేష్, దీపక్, సోను, రఘు, మల్లేష్, రాజశేఖర్, వినోద్, సాయి, దీపక్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కుషాయిగూడ: సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కుషాయిగూడ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఆదివారం కుషాయిగూడ పోలీసులు వీఎస్‌రెడ్డినగర్ కాలనీ సంక్షేమ సంఘం భవనంలో కమ్యూనిటీ పోలీసింగ్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ కాలనీవాసుల సహకారంతోనే నేరాల నియంత్రణ సాధ్యమని అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. కాలనీల్లో అపరిచిత వ్యక్తులు సంచరిస్తున్నట్లు గుర్తిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కాలనీల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

ఘనంగా శ్రీవారి కల్యాణం



మల్కాజిగిరి: ఆనంద్‌బాగ్‌లోని లక్ష్మీ వెంకటేశ్వర దేవస్థానంలో శ్రీవారి కల్యాణం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రధాన అర్చకులు ముదుంబై వేంకటరమణాచార్యులు, అర్చకులు తులసి రమణాచార్యులు కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. లోక కల్యాణార్థం ప్రతి నెల శ్రీవారి కల్యాణాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో రవీందర్‌రెడ్డి తెలిపారు.

సమస్య చిన్నదే..

ఇబ్బందులు పడుతున్న ప్రజలు

- పట్టించుకోని అధికారులు
- ఫిర్యాదు చేసినా స్పందించని వైనం



రామంతాపూర్ : రామంతాపూర్ పరిధిలోని వివిధ బస్తీలు, కాలనీలో నెలకొన్న చిన్న చిన్న సమస్యలతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అతి తక్కువ సమయంలో పరిష్కరించాల్సిన ఈ సమస్యల పట్ల అధికారులు , ప్రజాప్రతినిధులు దృష్టి సారించపోవడంతో ఆయా ప్రాంతాల వాసులు అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకుని చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని వివిధ కాలనీలు, బస్తీల సంక్షేమ సంఘం నేతలు కోరుతున్నారు.

పొంగుతున్న డ్రైనేజీలు

రామంతాపూర్ పరిధిలోని ఇందిరానగర్, వివేక్ నగర్, రాజేంద్రనగర్, వెంకట్‌రెడ్డినగర్ తదితర ప్రాంతాల్లో భూగర్భ డ్రైనేజీలు పొంగిపొర్లడంతో రోడ్లపై మురుగు ప్రవహిస్తోంది. దీనిపై ప్రజాప్రతినిధులు, అధికారులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోవడం లేదని ఆయా ప్రాంతాల ప్రజలు వాపోతున్నారు.

సమస్యపై ఫిర్యాదు చేయాల్సిన అధికారి
రవీందర్‌గౌడ్ - జల మండలి మేనేజర్
- 9154866578

అర్ధరాత్రి వరకు తెరిచి ఉంటున్న బార్లు



ప్రధాన రహదారిలోని పెద్ద చెరువు, దూరదర్శన్ కేంద్రం ఎదురుగా ఉన్న బార్లు అర్ధరాత్రి దాటిన తరువాత కూడా తెరిచి ఉండటంతో మద్యం ప్రియులు రోడ్లపై హల్‌చల్ చేస్తూ రోడ్ల మీద వాహనాలను నిలుపుతుండటంతో ఈ రోడ్డు ద్వారా వెళ్లే ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. సంబంధిత ఎక్సైజ్ పోలీసు అధికారులు జోక్యం చేసుకుని నిబంధనల ప్రకారం బార్లు, మద్యం దుకాణాలను తెరిచి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

మండల ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్‌గౌడ్ - 9440902315
ఉప్పల్ పోలీస్ స్టేషన్ ఎస్‌ఐ - 9490617457

బస్టాండ్‌లో అక్రమ పార్కింగ్‌తో అవస్థలు



రామంతాపూర్ ప్రధాన రహదారిలో బస్టాండ్‌లలో ఆటోలు బస్సులు రాకుండా అక్రమంగా పార్కింగ్ చేసి ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తున్నారు. స్థానిక వెంకట్‌రెడ్డినగర్ బస్టాండ్‌తో పాటు ఆర్టీసీ కాలనీ ఈ సేవా బస్టాండ్‌లో భారీ సంఖ్యలో కార్లను అక్రమ పార్కింగ్ చేస్తూ బస్సులు బస్టాండ్‌లోకి రాకుండా చేస్తున్నారు. స్థానికులు పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని సంక్షేమ సంఘం నేతలు కోరుతున్నారు.

ఈ సమస్యపై సమాచారం అందించాల్సిన అధికారి
చిరంజీవి, ఉప్పల్ ట్రాఫిక్ ఎస్‌ఐ - 9949887388

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

రామంతాపూర్ : ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ప్రాంతాల్లో గత నాలుగున్నరేళ్లుగా రాజకీయాలకు తావు లేకుండా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇచ్చి ప్రజల మన్నన చూరగొన్నానని ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి అన్నారు. ఆదివారం రామంతాపూర్‌లోని జనప్రియ అపార్ట్‌మెంట్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సిల్వర్ జూబ్లీ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మధ్య తరగతి ప్రజలు ఎక్కువగా నివసించే జనప్రియ అపార్ట్‌మెంట్‌లో డ్రైనేజీలు, రోడ్ల తదితర సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. కాలనీల, బస్తీల, అపార్ట్‌మెంట్ సంక్షేమ సంఘాలు తమ సంఘం అభివృద్ధితో పాటు రోడ్లపై చెత్త వేయడం అంతర్గత రోడ్లలో ట్రాఫిక్ ఇబ్బంది కలిగించే వాహనాల అక్రమ పార్కింగ్‌లతో పాటు అనేక విషయాలపై దృష్టి పెట్టి అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. గత 25 ఏళ్లుగా జనప్రియ అపార్టుమెంట్ వాసులు ఐకమత్యంగా ఉండి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావు, మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్‌రావుతో పాటు జనప్రియ అపార్టుమెంట్ సంక్షేమ సంఘం అధ్యక్షులు మహ్మద్ అలీ, ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్, ట్రెజరర్ ప్రమోద్‌రావు, సుధాకర్, నాగరాజు, దేవేందర్, నరసింహారావు, కై లాష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి

అలరించిన నృత్య ప్రదర్శన



నృత్య ప్రదర్శన చేస్తున్న దృశ్యం

ఉప్పల్: ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆదివారం శ్రీ మయూరి నృత్యాలయం గురువు రాజనాల శ్రీదేవి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఆలరించింది. నర్తన గణపతి, శరణు శరణు సురేంద్ర సన్నుత, కట్టెదుర వైకుంఠం, నీలమేఘ శరీర, నమశివాయతేయ్ అంశాలను గాయత్రీ, హంసిత, యజ్ఞ, కృతిక, శ్లోక, దీక్షిత,మనస్వి,ప్రణవి, అర్చన, సంయుక్త, రష్మీక ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి.

యాప్రాల్‌లో ఘనంగా బోనాలు

అల్వాల్: యాప్రాల్‌లోని కట్టమైసమ్మ ఆలయంలో బోనాల ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు అమ్మవారి ఆలయానికి చేరుకుని బోనాలు సమర్పించారు. శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎన్. రాంచందర్‌రావు, భానుప్రకాష్, జీకే. హన్మంతరావు, శ్రీనివాస్, శ్రీధర్‌గౌడ్, .సత్యనారాయణబాబు,. ధనలక్ష్మీ, వికే. మహేష్‌లు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.



బోనాల వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ ఎన్. రాంచందర్‌రావు

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం



డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి మల్లారెడ్డి

బోడుప్పల్: బీఆర్ఎస్ ప్రభుత్వం మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తుందని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో ఆదివారం రూ 3.42 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఆయన మేయర్ సామల బుచ్చిరెడ్డి కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ. కోట్లు వెచ్చించి నగర పాలక సంస్థ పరిధిలో మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. తాగునీరు, రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యత ఇస్తున్నామని, అలాగే పార్కులు, ప్రకృతి వనాలు, వైకుంఠ ధామాలు, సమీకృత వెజ్, నాన్‌వెజ్ మార్కెట్‌లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. బోడుప్పల్ పరిధిలోని అన్ని కాలనీల్లో దశల వారీగా మౌలిక వసతుల కల్పిస్తామన్నారు. పాలకవర్గం, కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పని చేసి రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవ్ రెడ్డి, కార్పొరేటర్లు జంగయ్యయాదవ్, చందర్‌గౌడ్, పద్మారెడ్డి, అనిత, దుర్గమ్మ, హేమలతా జంగారెడ్డి, వెంకటేశ్‌యాదవ్, రమా, పద్మ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

అల్వాల్: రోడ్డు ప్రమాదంలో సెంట్రింగ్ కార్మికుడు మృతి చెందిన సంఘటన నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. నేరేడ్‌మెట్‌కు చెందిన రాంచందర్‌రావు (56) సెంట్రింగ్ పని చేసేవాడు. ఆదివారం తెల్లవారు జామున అతను నేరేడ్‌మెట్ నుంచి బోయిన్‌పల్లికి వెళ్తుండగా రామకృష్ణపురం బిడ్జి వద్ద వేగంగా వచ్చిన కారు ఢీ కొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు అతడిని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థి అదృశ్యం



వెంకన్న (ఫైల్)

మల్కాజిగిరి: ఓ విద్యార్థి అదృశ్యమైన సంఘటన మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్‌ఐ సతీష్ కథనం మేరకు... ఈస్ట్ ఆనంద్‌బాగ్ లక్ష్మీనగర్ కాలనీకి చెందిన కె.వెంకన్న(17) ఈ నెల 11 ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగిరాలేదు. అతడి కోసం గాలించినా ఆచూకీ తెలియకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడి ఆత్మహత్య

అల్వాల్: ఉరివేసుకుని ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్‌ఐ బేతప్ప కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.. మెదక్ జిల్లా చేగుంటకు చెందిన భాస్కర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి అల్వాల్‌లోని వజ్రా ఎన్‌క్లేవ్‌లో నివాసం ఉంటున్నారు. రోజు విడిచి రోజు ఒకరు కారు నడుపుతూ ఉంటారు. కాగా తమ్ముడు శ్రీకాంత్‌రెడ్డి పనిమీద గోవాకు వెళ్లగా, భాస్కర్‌రెడ్డి ఈ నెల 11న రాత్రి అతడికి ఫోన్‌లో తన బ్యాంక్ అకౌంట్ వివరాలు మెసేజ్ చేశాడు. ఉదయం చూసుకున్న శ్రీకాంత్ రెడ్డి ఎన్నిసార్లు అన్నకు ఫోన్ చేసిన స్పందన లేకపోవడంతో 13న అల్వాల్‌లో ఉంటున్న బంధువులకు ఫోన్ చేసి సమాచారం అందించాడు. వారు ఇంటికి వెళ్లి చూడగా భాస్కర్‌రెడ్డి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని కనిపించాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బీజేపీతోనే సమస్యల పరిష్కారం



బీజేపీలో చేరుతున్న పలు పార్టీల కార్యకర్తలు

రామంతాపూర్ : ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే సత్తా ఒక్క బీజేపీకి ఉందని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. ఆదివారం రామంతాపూర్ బీజేపీ కార్యాలయంలో ఉప్పల్‌కు చెందిన బెండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలు పార్టీల నేతలు, కార్యకర్తకు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ ఉప్పల్ తన హయాంలోనే ఎలివేటెడ్ కారిడార్, చర్లపల్లి రైల్వే టెర్మినల్‌తో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానన్నారు. గత నాలుగున్నరేళ్లుగా నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో దేశాభివృద్ధి చూసి యువత పార్టీలో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో రామంతాపూర్, హబ్సిగూడ డివిజన్‌ల కార్పొరేటర్లు బండారు శ్రీవాణి వెంకట్‌రావు, కక్కిరేణి చేతన హరీష్, డాక్టర్ శిల్పారెడ్డి, కాలేరు రామోజీ, మహంకాళి లక్ష్మణ్, రఘు, కొండేరు రాకేష్, పవన్, రాములు, శ్రీనాథ్, రావుల బాలకృష్ణ, రేవల్లి రాజు, దేవేందర్‌రెడ్డితో పాటు స్థానిక బీజేపీ నేతలు పాల్గొన్నారు.

చలో ఇందిరాపార్క్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

అల్వాల్: తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ ఈ నెల 20న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించనున్న చలో ఇందిరా పార్క్ కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆదివారం అల్వాల్‌లోని బాలాజీ వెంకటేశ్వర ఆలయంలో ఆలయ ఫౌండర్ రాజ సంజయ్ గోపాల్ సైంచర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫోరం అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 20న ఇందిరా పార్క్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తెలంగాణ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఫోరం ప్రధాన కార్యదర్శి పి. సురేందర్‌రెడ్డి, కే. వీరాస్వామి, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కోడిపందేల స్థావరంపై పోలీసుల దాడులు..



కుషాయిగూడ: గుట్టుగా కోడి పందేలు నిర్వహిస్తున్న స్థావరంపై పోలీసులు ఆకస్మిక దాడులు చేశారు. ముగ్గురు నిర్వాహకులను అదుపులోకి తీసుకుని కోడి కత్తులు, నగదు స్వాధీనం చేసుకున్న ఈ సంఘటన ఆదివారం చర్లపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. చర్లపల్లి చౌరస్తా సమీపంలోని ఖాళీ ప్రదేశంలో కొందరు వ్యక్తులు కోడిపందేలు నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో మల్కాజిగిరి ఎస్ఓటీ పోలీసులు, చర్లపల్లి పోలీసులు దాడులు చేశారు. ఉక్షమ్మగుంట సుబ్బారావు, కటికెల చిన్నబాబు, పూడి సురేష్‌లను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి పందెం కోళ్లు, చిన్న కోడి కత్తులు, 11,600 నగదు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.



క్రియేటివ్‌నగర్ కాలనీ నూతన కార్యవర్గం ఎన్నిక

మౌలాలి: మౌలాలి డివిజన్ క్రియేటివ్‌నగర్ కాలనీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో గౌరవ సలహాదారుగా చుంకు శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడిగా లోకనాథం, అధ్యక్షుడిగా ఎంఎం.జయరాం, ఉపాధ్యక్షులుగా ఆర్ఎస్ఆర్ ప్రసాద్, బీఎంకె.శర్మ, ప్రధాన కార్యదర్శిగా మణికుమార్, సంయుక్త కార్యదర్శులుగా సీడీ ఎం.రాయ్, శ్రీకాంత్, కోశాధికారిగి రత్నకుమార్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా ఆర్.శ్రీధర్, నర్సింహ, సలహాదారులుగా ఎస్ఆర్‌కే.మూర్తి, కార్యవర్గ సభ్యులుగా ప్రత్యూషరెడ్డి, రవీందర్, వేణుగోపాల్, కిషోర్ నియమితులయ్యారు.



క్రియేటివ్‌నగర్ కాలనీ నూతన కార్యవర్గం

మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవలు

హబ్సిగూడ: మధుర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని ట్రస్ట్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం హబ్సిగూడ డివిజన్ వెంకట్‌రెడ్డినగర్‌లోని సాయిరాం కాన్వెంట్ స్కూల్‌లో ట్రస్ట్ ఆధ్వర్యంలో కిమ్స్ ఆస్పత్రి, లయన్స్ క్లబ్ కంటి ఆస్పత్రి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. గత 25 ఏళ్లుగా ఉప్పల్ నియోజకవర్గంలో ట్రస్ట్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహ్మద్ రఫీక్, కాలేరు జైనవీన్, షేక్ ఖాదర్‌వలీ, మల్లేష్‌యాదవ్, నర్సింహా, రవీందర్‌రెడ్డి, నరేందర్ ముదిరాజ్, రాఘవ, నర్సింగ్ ముదిరాజ్, హరీష్ గంగపుత్ర, ఈశ్వర్, అశోక్‌యాదవ్, రాముల, జాంగిర్, సాయి, గౌస్, ముస్తఫా, సురేష్, టిల్లు, సంతోష్, సాయిబాబా, సాల్మన్‌బాబ, వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మందులు పంపిణీ చేస్తున్న రాగిడి లక్ష్మారెడ్డి

సమష్టిగా కాలనీ అభివృద్ధికి కృషి చేయాలి

కుషాయిగూడ: ఐక్యంగా ఉంటూ కాలనీని అభివృద్ధి చేసుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. చర్లపల్లి డివిజన్, శివసాయినగర్ కాలనీలో నిర్మించిన కమ్యూనిటీహాల్‌ను ఆదివారం ఆయన మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి తన సహకారం అందజేస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్‌పాల్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్, సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, జొండ్ల ప్రభాకర్‌రెడ్డి, సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, కాసం మహిపాల్‌రెడ్డి, మురళీపంతులు, కాలనీ సంక్షేమసంఘం ప్రతినిధులు పద్మారెడ్డి, రామచంద్రారెడ్డి, దామోదర్‌రెడ్డి, చక్రపాణి, సరికొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

లలిత సహస్రనామ పారాయణం



లలిత సహస్రనామ పారాయణం చేస్తున్న మహిళలు

మౌలాలి: మౌలాలి డివిజన్ బీజేపీ కార్యాలయంలో కార్పొరేటర్ గున్నాల సునీతశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ప్రవచనకర్త అనంతలక్ష్మి సమక్షంలో ఆదివారం అనంతకోటి లలితా సహస్రనామ పారాయణం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అర్బన్ అధ్యక్షులు పన్నాల హరీష్‌రెడ్డి, నాయకులు శేఖర్‌యాదవ్, శ్రావణ్, సాయిప్రసాద్, గోపు రమణారెడ్డి, జీకె, అంజలి, లావణ్య, తిరుమలదేవి, ఆర్కే.శ్రీనివాస్, సదానంద్‌గౌడ్, మహేష్, గిరివర్ధన్‌రెడ్డి, నాగరాజు, లింగారావు, రవియాదవ్, సుధీర్, సాయిబాబు, శివగౌడ్, వెంకటేష్, ఫణీందర్‌రావు, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యభిచార గృహంపై దాడి

ఉప్పల్: గుట్టు చప్పుడు కాకుండా వ్యభిచారం నిర్వహిస్తున్న ఓ ఇంటిపై ఉప్పల్ పోలీసులు దాడి చేశారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. రామంతాపూర్ రాంశంకర్‌నగర్‌లోని ఓ ఇంట్లో గత కొంత కాలంగా వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో ఉప్పల్ పోలీసులు దాడి చేసి నిర్వాహకులు, విటుడిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 6 సెల్‌ఫోన్లు, రూ.2570 నగదు తదితరాలను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.